క్లుప్తంగా

పోలేరమ్మకు ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకారంలో పోలేరమ్మ అమ్మవారు

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణ శివారులో అల్లూరి పోలేరమ్మకు సోమవారం నూతన సంవత్సర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంతోపాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించారు. పలువురు వాహన పూజలు చేయించుకున్నారు.

శుభాకాంక్షలు


హైదరాబాద్‌లో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చంద్ర గ్రూప్ చైర్మన్ ఆవుల చంద్రశేఖర్‌రెడ్డి

కారు-ఆర్టీసీ బస్సు ఢీ.. ఒకరికి గాయాలు

కొమరోలు: కారు, ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటన స్థానిక వేంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద సోమవారం చోటుచేసుకుంది. కడప ఆర్టీసీ డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సు మార్కాపురం నుంచి కడపకు వెళ్తున్న సమయంలో పోరుమామిళ్ల నుంచి కొమరోలుకు వస్తున్న కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. కారు ముందు భాగం ధ్వంసం కాగా అందులో ప్రయాణిస్తున్న ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా అయ్యప్ప స్వామి నగరోత్సవం



పొదిలి: నూతన సంవత్సరం సందర్భంగా పొదిలిలో సోమవారం రాత్రి అయ్యప్పస్వామి నగరోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా అయ్యప్ప స్వామి ఆలయంలో భజనలు, పడిపూజ చేశారు. ఆలయ పూజారులు మురళీ, వాసు, గురుస్వాములు యక్కలి శేషగిరిరావు, అప్పల శంకర్‌స్వామి, జి.సుబ్బారావు ఆధ్వర్యంలో పొదిలి పుర వీధుల్లో నగరోత్సవం సాగింది. పెద్ద సంఖ్యలో మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

వార్డు సచివాలయం తనిఖీ



మార్కాపురం టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని కోనేటి వీధి వార్డు సచివాలయం-1ను సోమవారం కమిషనర్ డి.రవీంద్ర ఆకస్మిక తనిఖీ చేశారు. ఈనెల 3వ తేదీన ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమం అమలుపై సిబ్బందితో చర్చించి వారికి పలు సూచనలు చేశారు. సిబ్బంది బయటకు వెళ్లే సమయంలో మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. మేనేజర్ శ్రీనివాసన్, ఆర్ఓ రంగారావు, సిబ్బంది నాయక్, మున్సిపల్ సిబ్బంది తదితరులు వెంట ఉన్నారు.


దర్శి: వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డిలను సన్మానిస్తున్న డీఎస్పీ, ఇతర పోలీస్ అధికారులు


తాళ్లూరు: ఒంగోలులో ఎంపీ మాగుంటకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు


జంకెకు శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ నాయకులు

నూతనోత్తేజం


గొట్లగట్టు కేజీబీవీలో కేక్ కట్ చేస్తున్న ప్రిన్సిపాల్ సురేఖ


బాబా క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఎస్పీ వీరరాఘవరెడ్డి, హరిహరరావు


తర్లుపాడులో ఎంపీపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీడీఓ, అధికారులు


రాచర్ల: జెడ్పీటీసీ పగడాల దేవిని సన్మానిస్తున్న ఎంపీడీవో కవిత

దర్శి: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలు తమ నివాసంలో నాయకులు, కార్యకర్తలతో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిపారు. డీఎస్పీ అశోక్ వర్ధన్‌రెడ్డి, సీఐ రామకోటయ్య, ఎస్సై రామకృష్ణ, డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్సైలు వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డిలను గజమాలలతో ఘనంగా సత్కరించారు. నూతన సంవత్సర కేక్‌లు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం నియోజకవర్గంలోని వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, బూచేపల్లి అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. నాయకులతో బూచేపల్లి నివాస ప్రాంగణం కిక్కిరిసిపోయింది. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం బాషా, ఎంపీపీ సుధాఅచ్చయ్య, వైస్ ఎంపీపీ కొరివి మునలయ్య, మాజీ ఎంపీపీలు ఇత్తడి దేవదానం, పోశం మధుసూదన్‌రెడ్డి, కోట రామిరెడ్డి, గోళ్లపాటి మోషే, యేరువ సుబ్బారెడ్డి, దర్శి, తాళ్లూరు మండల కన్వీనర్‌లు వెన్నపూస వెంకటరెడ్డి, తూము వెంకట సుబ్బారెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఐవీ సుబ్బారెడ్డి, మాజీ మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు ఇంద్రసేనారెడ్డి, కేసరి రాంభూపాల్‌రెడ్డి, రాము, జెడ్పీటీసీ రత్నరాజు, కౌన్సిలర్‌లు మేడం మోహన్‌రెడ్డి, ఆవుల జ్యోతి శివారెడ్డి, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు చింతలపూడి శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కేవీ రెడ్డి, సాగర్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ సద్ది పుల్లారెడ్డి, మాజీ జెడ్పీటీసీలు లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, దామెర్ల చంద్రం, ఎస్సీసెల్ యూత్ అధ్యక్షుడు జక్కుల రామకృష్ణ, నాయకులు శ్రీనివాసరెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, నరశింహారెడ్డి, పుట్ట రవి, జగన్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

■ తాళ్లూరు (ముండ్లమూరు): నూతన సంవత్సరం సందర్భంగా వైఎస్సార్ సీపీ ముఖ్యనేతలను కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు ముండ్లమూరు, తాళ్లూరు మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డిని ఒంగోలులోని ఆయన కార్యాలయంలో సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దర్శిలోని వారి కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలు పేస్ కాలేజీలో వైఎస్సార్ సీపీ నాయకుడు మద్దిశెట్టి శ్రీధర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్‌రెడ్డి, నాయకులు చింతా శ్రీనివాసరెడ్డి, బంకా నాగిరెడ్డి, మేడగం రమణారెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు ఐవీ సుబ్బారెడ్డి, సుంకర బ్రహ్మారెడ్డి, ముండ్లమూరు మండల పార్టీ అధ్యక్షుడు బిజ్జం వెంకట సుబ్బారెడ్డి, అంబటి వెంకటేశ్వరరెడ్డి ఉన్నారు.

■ గిద్దలూరు రూరల్: పాత సంవత్సరానికి స్వస్తి పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ గిద్దలూరు పట్టణంలోని నాయకుల ఇంట సోమవారం న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు చేరెడ్డి లింగారెడ్డి, డాక్టర్ సీహెచ్ రంగారెడ్డిలు పట్టణంలోని గణేష్ నగర్‌లో నూతనంగా రాజారెడ్డి వైద్యశాలను ప్రారంభించారు. గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణలకు కమిషనర్ వై.రామకృష్ణయ్య, వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణలకు అభిమానులు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. పాదలకుంటపల్లెలో ఎంపీపీ కడప లక్ష్మి ఇంట వేడుకలు నిర్వహించారు. స్థానిక అటవీ శాఖలోని డిప్యూటీ డైరెక్టర్ వై.నరసింహారావుకు అటవీశాఖ అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పోలీసుస్టేషన్‌లో సీఐ దేవప్రభాకర్, ఎస్సైలు మహేష్, సుబ్బరాజు, కృష్ణపావని, అజితలు మార్కాపురంలోని డీఎస్పీ వీరరాఘవరెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్థానికులు పెద్ద ఎత్తున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సెయింట్ పాల్స్ విద్యా సంస్థల అధినేత గోన ఆశీర్వాదం, ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ సూరిబాబుతో పాటు పలువురు వైద్యులకు, పలువురు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేలు పిడతల సాయికల్పనారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డిల ఇంట నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.

■ పుల్లలచెరువు: నూతన సంవత్సర వేడుకలను మండలంలో సోమవారం అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. గ్రామ గ్రామాన పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. ఉదయం నుంచే తమ అభిమాన నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు వద్దకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మరియదాసు అధ్యక్షతన నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కందుల వెంకటయ్య నూతన సంవత్సర వేడుక కేక్ కట్ చేశారు. అధికారులు, నాయకులు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్ దాసును వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది, ఎంఈవో శామ్యూల్‌జాన్, ఇందిరాప్రసాద్‌లను ఉపాధ్యాయులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండల కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఇళ్ల వద్దకు మండలంలోని ప్రజలు, అభిమానులు వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

■ బేస్తవారిపేట: నూతన సంవత్సర వేడుకలు మండల ప్రజలు ఆనందంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధ రాత్రి 12 గంటలకు టపాసులు కాల్చి కేరింతలతో నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రార్థన మందిరాల్లో కేక్‌లు కట్ చేసి పంచి పెట్టారు. ఎంపీపీ కార్యాలయంలో వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు వెంకట రాజయ్య, ఎంపీడీఓ పార్వతి, ఎంఈఓలు కాశయ్య, సీహెచ్ రమణారెడ్డి, తహసీల్దార్ డీవీబీ వరకుమార్‌లకు ఉపాధ్యాయులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

■ పెద్దదోర్నాల: నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. చేదు, తీపి జ్ఞాపకాలు మరిచి నూతన సంవత్సరంలోకి అడుగిడేందుకు మండలంలోని అన్ని గ్రామాల మహిళలు తమదైన శైలిలో రంగు రంగుల ముగ్గులతో నూతన సంవత్సరాన్ని స్వాగతం పలికారు. సోమవారం మండలానికి చెందిన పలు శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండలానికి చెందిన పలు పార్టీల నాయకులు ఎంపీపీ గుమ్మా పద్మజ, మేజర్ పంచాయితీ సర్పంచ్ చిత్తూరి హారిక, తహసీల్దార్ వేణుగోపాలరావు, ఎంపీడీవో నాసర్‌రెడ్డి, ఎస్ఐ అంకమరావును కలిసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు.

■ కొమరోలు: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం చిన్నపెద్ద తేడా లేకుండా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆదివారం అర్ధ రాత్రి సమయంలో పురవీధుల్లో స్థానికులు ఆటపాటలు నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోమవారం ఉదయం నుంచి పాఠశాల విద్యార్థులు శుభాకాంక్షలు తెలుపుకుంటూ గ్రీటింగ్స్, చాక్లెట్స్ పంచుకున్నారు. గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు కామూరి రమణరెడ్డి నివాసం వద్ద కామూరి రమణరెడ్డికి, ఎంపీపీ కామూరి అమూల్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అర్థవీడు జెడ్పీటీసీ చెన్ను విజయ.. కామూరి రమణరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కామూరి రమణరెడ్డి ఒంగోలులోని ఎంపీ కార్యాలయానికి వెళ్లి ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డికి శుభాకాంక్షలు తెలిపి బొకే అందజేశారు.

■ దొనకొండ: స్థానిక ఎంపీపీ కార్యాలయంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, ఎంఈఓ ఎస్.సాంబశివరావు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావులు ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళికి పుష్ప గుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దర్శిలో జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి నివాసంలో జరిగిన నూతన సంవత్సర వేడుకలకు దొనకొండ నుంచి తరలి వెళ్లారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, స్థానిక సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, నూనె వెంకటరెడ్డి, తమ్మనేని సుబ్బారెడ్డి, బత్తుల వెంకటసుబ్బయ్య, గొంగటి పోలిరెడ్డి, పత్తికొండ వెంకటసుబ్బయ్య తదితర నాయకులు వెళ్లారు.


త్రిపురాంతకం: కేక్ కట్ చేస్తున్న నాయకులు

■ త్రిపురాంతకం: నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులను కలిసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. త్రిపురాంతకం శాఖ గ్రంథాలయంలో ఆ సంస్థ చైర్మన్ ఆర్ సుశీల వెంకట పిచ్చయ్య, దూపాడులో ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డిని కలిసిన పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు దగ్గుల గోపాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ పొన్న వెంకటలక్ష్మి తదితరులను పలువురు ప్రముఖులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

■ రాచర్ల: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఉల్లాసంగా జరిగాయి. జెడ్పీటీసీ పగడాల దేవి, శ్రీరంగం నివాస గృహంలో మండల అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి ఒకరికొరకు నూతనంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎంపీడీవో కె.కవితచౌదరి, పంచాయతీ కార్యదర్శులు ప్రతాప్‌రెడ్డి, సురేష్, రంగనాయకులు, వైఎస్సార్ సీపీ మండల నాయకుడు సూర పాండురంగారెడ్డి, ఎం.మురళి పాల్గొన్నారు.

■ మార్కాపురం: నూతన సంవత్సరం-2024 వేడుకలను మార్కాపురం పట్టణ ప్రజలు ఆనందోత్సాహాల నడుమ సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మార్కాపురంలో మున్సిపల్ శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ స్వగృహంలో కేక్ కట్ చేశారు. వైఎస్సార్ సీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మీర్జా షంషేర్ ఆలీబేగ్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, యర్రగొండపాలెం, మార్కాపురం, కొండేపి నియోజకవర్గాలకు చెందిన పలువురు వైఎస్సార్ సీపీ నేతలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, జూనియర్ కళాశాల సిబ్బంది మంత్రి సురేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి నివాసం వద్ద సందడి వాతావరణం నెలకొంది. మార్కాపురం, యర్రగొండపాలెం నియోజకవర్గాలకు చెందిన పలువురు నాయకులు జంకెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, కమిషనర్ రవీంద్రకు పలువురు నేతలు, అధికారులు శుభాకాంక్షలు చెప్పారు. సబ్‌కలెక్టర్ రాహుల్ మీనాను డివిజన్‌లోని అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి శుభవాణికి పలువురు న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు. డీఎస్పీ వీరరాఘవరెడ్డి, సీఐ ఆవుల వెంకటేశ్వర్లును ఎస్సైలు కోటేశ్వరరావు, వెంకటేశ్వరనాయక్, సువర్ణలతోపాటు కంభం, గిద్దలూరు సీఐలు, ఎస్సైలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసిన వారిలో వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, సీహెచ్ అంజమ్మ శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు ఉన్నారు.

బాబా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఎస్పీ

■ మార్కాపురం రూరల్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం అర్ధరాత్రి మార్కాపురం పట్టణంలోని వివిధ ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించి స్వామివార్లను దర్శించుకున్నారు. నెహ్రూ బజారులోని బాబా మందిరంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను డీఎస్పీ వీరరాఘవరెడ్డి, మందిర అధ్యక్ష కార్యదర్శులు పేరం సత్యనారాయణ, గోపాలుని హరిహరరావు, కృష్ణమోహన్ తదితరులు ఆవిష్కరించారు.

■ పొదిలి/పొదిలి రూరల్: పొదిలిలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి నివాసానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ టీఎఫ్ క్యాలెండర్‌ను ఉడుముల ఆవిష్కరించారు. ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సీఐ రాఘవేంద్రకు సిబ్బందితోపాటు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసులరెడ్డి, పట్టణ కన్వీనర్ నూర్జహాన్, జిల్లా కార్యదర్శి జి.చెన్నారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సాయి రాజేశ్వరరావు,పట్టణ కన్వీనర్ నూర్జహాన్, కల్లం సుబ్బారెడ్డి గృహాల్లో, కార్యాలయాల్లో వేడుకలు జరిగాయి. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీకృష్ణకు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వెంకట సైదులుకు సిబ్బంది, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ డానియల్ జోసఫ్‌ను సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.


పొదిలిలో మాజీ ఎమ్మెల్యే ఉడుములకు శుభాకాంక్షలు తెలుపుతున్న పొదిలి నాయకులు


మాజీ ఎమ్మెల్యే ఉడుములకు శుభాకాంక్షలు చెబుతున్న కొనకనమిట్ల నాయకులు


సీఐ, ఎస్సైకి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


సీఐ వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైస్ చైర్మన్ ఇస్మాయిల్, తదితరులు

■ కొనకనమిట్ల: మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డిని పొదిలిలోని ఆయన నివాసంలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్‌లు కామసాని వెంకటేశ్వరరెడ్డి, ఉడుముల కాశిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఉడుముల కాశిరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు తాతిరెడ్డి చిన వెంకటరెడ్డి, ఆదర్శ రైతు ఉడుముల గురవారెడ్డి, మందలపు శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■ తర్లుపాడు: నూతన సంవత్సర వేడుకలు మండలంలో అంబరాన్నంటాయి. సోమవారం ఉదయం పలు ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగులు సహచర ఉద్యోగులకు నూతన శుభాకాంక్షలు తెలుపుతూ ఉత్సాహంగా గడిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎంపిపి భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, స్వగృహంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని ఎంపీపీ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. దేవాలయాలు, మసీదులు, చర్చిల వద్ద సందడి నెలకొంది. పండ్ల దుకాణాలు, స్వీట్ షాపులు, రెస్టారెంట్లు కొనుగోలుదారులతో కళకళలాడాయి.


కొమరోలు: కామూరికి శుభాకాంక్షలు తెలుపుతున్న జెడ్పీటీసీ చెన్ను విజయ


గిద్దలూరు: వైద్యశాలను ప్రారంభిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


బేస్తవారిపేట: శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


పెద్దదోర్నాల: ఎంపీపీ పద్మజకు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు


దొనకొండ: ఎంపీపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు, నాయకులు

ఉపాధ్యాయ సంఘాల క్యాలెండర్‌లు ఆవిష్కరణ


ముండ్లమూరు: ఎంపీపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ముండ్లమూరు: స్థానిక ఎంపీపీ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన క్యాలెండర్‌లను ఎంపీపీ సుంకర సునీతాబ్రహ్మారెడ్డి ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మారెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎంపీపీకి నూతన సంవత్సర శుభాకాంక్షల

ఎంపీపీ సుంకర సునీత దంపతులను మండలంలోని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, పలు శాఖల అధికారులు, సిబ్బంది సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

5న ఈశ్వరీదేవి అమ్మవారి ఆరాధన మహోత్సవాలు


ప్రత్యేక అలంకరణలో ఈశ్వరీదేవి అమ్మవారు

రాచర్ల: కంభం మండలం తుడిమెళ్ల పంచాయతీ పరిధి మదారుపల్లెలో వెలసిన శ్రీ ఈశ్వరీదేవి (ఈశ్వరమ్మ) అమ్మవారి ఆరాధన మహోత్సవాలు ఈ నెల 5వ తేదీ శుక్రవారం ఉదయం నుంచి ప్రారంభం కానున్నాయి. శ్రీ ఈశ్వరీదేవి అమ్మవారి ఆరాధన మహోత్సవాలు ప్రతి సంవత్సరం స్వస్తిశ్రీ చంద్రమానేన శ్రీ శుభకృత్ సంవత్సరం మార్గశిర బహుళ నవమీలు సరియగు తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఈశ్వరీదేవి కార్యనిర్వాహకులు కాకర్ల ఈశ్వరయ్య, కోట గోవిందరావు తెలిపారు.

ఆరాధన ఉత్సవ కార్యక్రమాలు

శుక్రవారం ఉదయం సుప్రభాతం, యంత్ర పుష్పనీరాజనం, మధ్యాహ్నం ఈశ్వరీదేవి సత్రంలో అన్నదానం, సాయంత్రం అభిషేకం, కుంకుమార్చనలు, ఉదయం 11 గంటలకు సత్యనారాయణ గురూజీ ద్వారా భజనలు, ఉపన్యాసములు, విష్ణు సహస్రనామములు, భగద్గీత చదవడం జరుగుతుంది. రాత్రి 11 గంటలకు ఈశ్వరీదేవి అమ్మవారి గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆలయ ప్రాంగణంలో సంస్కృతిక కార్యక్రమాలతో కోలాటాలతో పాటు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటకాలు నిర్వహిస్తున్నారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాలు విజయవంతం చేయాలని కోరారు.

ఎస్‌టీయూ డైరీ ఆవిష్కరణ

పుల్లలచెరువు: ఎస్‌టీయూ డైరీ, క్యాలెండర్‌ను ఎంపీపీ కందుల వెంకటయ్య సోమవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైందని, వృత్తికి న్యాయం చేస్తూ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఎంఈవో శామ్యూల్‌జాన్, ఇందిరా ప్రసాద్‌లతో పాటు నాయకులు పూర్ణయ్య, లక్ష్మీనారాయణ, దేశానాయక్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వేడుకల్లో మంత్రి సురేష్


కేక్ కట్ చేస్తున్న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

యర్రగొండపాలెం: పరిస్థితుల అనుగుణం.. వ్యూహంలో భాగంగానే అభ్యర్థుల మార్పు జరుగుతోందని, ఈ విషయంపై టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు మాట్లాడే అర్హత లేదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సోమవారం యర్రగొండపాలెంలో నూతన సంవత్సరం వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. తొలుత మంత్రి కేక్ కట్ చేసి నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. అనంతరం నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీలు దొంతా కిరణ్‌గౌడ్, కోట్ల సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు చేదూరి కన్న, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, బీవీ సుబ్బారెడ్డి, ఎల్లారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాష పాల్గొన్నారు.